

వివరాలు మెయిన్‌లో...

అభివృద్ధే ధ్యేయంగా పని చేశాం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 18 జూన్, 2024 | పేజీలు : 04

# నిషేధిత తవ్వకాలపై తక్షణ చర్యలు చేపట్టాలి

**ఆకేరు వాగు పరిసర ప్రాంతంలో భూములు మాయం**

**అక్రమార్కులను ఆపేందుకు ప్రయత్నాలు శూన్యం**

**అధికారుల విధులు భగ్నం చేస్తున్న మండల పాలకులు**



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మండలంలో ఆకేరు వాగు పరిసర ప్రాంతంలో అక్రమార్కులు వ్యవసాయ భూములు మాయం చేస్తున్నారు. యదేచ్ఛగా తనదైన శైలిలో ఇటాచ్చి, జేసిబీ వాహనాలతో అక్రమ తవ్వకాలు జోరుగా కొనసాగిస్తున్నారు. సంవత్సరాల తరబడి ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లతో తవ్వకాలు నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి విషయమై పలుమార్లు తవ్వకాల నిర్వహణ కారణంగా గ్రౌండ్ లెవెల్ నీటి శాతం తగ్గిపోతుందని రైతులు, రాకపోకల మధ్య అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు ఆరోపణలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అక్రమ రవాణా చేస్తున్న వారిని నిలదీసేందుకు ప్రయత్నిస్తే, వారిపై దురుసుగా ప్రవర్తించడం కారణంగా ప్రశ్నించేందుకు స్థానికులు భయపడుతున్నారనే వాదన వినిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతి వినాశనానికి పాల్పడుతూ తవ్వకాలు నిర్వహించి, వ్యవసాయ భూములను ధ్వంసం చేస్తున్నారని పలుమార్లు వార్తా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఒకవేళ స్థానిక అధికారులు అక్రమ రవాణా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే చాలు, మండల ప్రజా ప్రతినిధులు సమస్యలోకి ప్రత్యక్షమై అధికారుల ప్రయత్నాలను భగ్నం చేస్తున్నారు. స్తానికులపై వారికున్న యాజమాయిషి కోల్పోకూడదనే ఉద్దేశ్యంతో చేస్తున్న పైరవీలు మంచికా.. చెడుకా అనే ఆలోచనతో పని లేకుండా సీన్లో ఎంట్రీ అవుతారు. అక్రమ రవాణా అడ్డుకోవాలని సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక అధికారి మరింత ఒత్తిడి ప్రభావం తీసుకురావడం సహజంలో మార్పు తీసుకు వస్తామని అలా డ్యూటీ మైండెడ్ ఉంటే అధికారికి బదిలీ ఖాయమని తెలుస్తోంది. తక్షణమే మండల పాలకులు జిల్లా పాలకులతో చర్చించి అధికారులను బదిలీ చేసేందుకు ముహూర్తం పెడతారని వాదన వినిపిస్తుంది. గతంలో కొంతమంది అధికారులకు ఇదే పరిస్థితి నెలకొని వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు ముచ్చటిస్తున్నారు. మండల స్థాయిలో అధికారులు వారి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సందర్భంలో పాలకులు అడ్డగించే ప్రయత్నాలు చేసి, అక్రమ రవాణాకు అడ్డు, అదుపు లేకుండా స్వతంత్రత కల్పించడం దారుణమని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామం నుంచి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లాలంటే అక్రమార్కులు తవ్వకాలు నిర్వహించిన ఏ గుంతలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని, అనుక్షణం భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నామని రైతన్నలు చెబుతున్నారు. వ్యవసాయ భూముల వద్దకు వెళ్లే దారిలో అడ్డదిడ్డంగా ఇసుక ట్రాక్టర్లను నిలిపివేసి, కనీసం పండించిన ధాన్యం తరలించేందుకు వీలు లేకుండా ప్రతి విషయంలో సహజీవనానికి ఆటంకం కల్పిస్తున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలపై ఫిర్యాదు చేసిన, ప్రజా ప్రతినిధులు అడ్డుకుంటున్నారని నిరాశతో ఫిర్యాదు చేయడమే మానేసినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్ధన్నపేట మండల పరిధిలో ప్రజాస్వామ్య పరిపాలనకు బదులు, రాజరికపు పాలన కొనసాగించే ప్రయత్నం నీకు నాంది పలికే విదంగా ఉంటినది స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమంగా చేస్తున్న నిషేధిత తవ్వకాలపై తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో తలెత్తుతున్న అక్రమ దందాలపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ఎంపి కావ్య**

ప్రజాపక్షం/వరంగల్ : త్యాగాలకు ప్రతీకగా భావించే ఈద్ అల్ అధా బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని పలు ఈద్గాల్లో ఉదయం వేళల్లోనే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు. త్యాగనిరతి, భక్తి విశ్వాసానికి ప్రతీగగా జరుపుకునే ఈ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకున్నారు. అల్లాను అనుసరించి సమాజహితం కోరి ప్రతీ ఒక్కరూ నిస్వార్ధ సేవలందించాలనే బోధనలను అనుసరించి ముస్లీంలు సాంప్రదాయరీతిలో పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తాము సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు పంచిపెట్టాలనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలనే హితబోధనలను ముస్లీంలు తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రతిఒక్కరిలో సోదరభావం, ఐక్యత పెరగాలని ఆకాంక్షిస్తూ పండుగ సంతోషంగా జరుపుకున్నారు. బక్రీద్ వేడుకలు జరుపుకుంటున్న ముస్లీం సోదరులకు ప్రముఖులు కుల, మతాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మత పెద్దలు,మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపి కడియం కావ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా ముస్లీం సోదరులకు మంత్రితో పాటు పలువురు ప్రముఖులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# అల్లా దయవల్ల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారాని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని (సి ఆర్ నగర్) బాంబుల గడ్డలోని ఈద్గాలో ముస్లిం పెద్దలతో ఏర్పాటు చేసిన బక్రీద్ పండుగ సందర్భంగా వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు గండ్ర సత్యనారాయణ రావు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దైవాజ్ఞను అనుసరించి సమాజహితం కోరి ప్రతీ ఒక్కరూ నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందన్నారు. మనకు ఉన్న దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని సూచించారు. ఆ అల్లా దయవల్ల నియోజకవర్గం ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జీఎస్సార్ ను ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు కౌన్సిలర్లు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## హద్దురాళ్ల కడీలు విరగొట్టిన వ్యక్తులపై చట్టపరంగా పోరాడుతాం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మేము కొనుగోలు చేసిన భూమిలోకి వచ్చి హద్దురాళ్లు, కడిలు విరగొట్టి భూమి ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరంగా పోరడుతామని గుమ్మడిదల మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గడ్డం సత్యనారాయణ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలంలోని పెద్దగొట్టిముక్కుల గ్రామంలోని 2వ సీరియల్ సర్వేనెంబర్ 70లో 5 ఎకరాల 2 గుంటల భూమిని అదే గ్రామనికి చెందిన వాకిటి జంగారెడ్డి వద్ద 1993లో ఖరీదుకు కొనుగోలు చేసి అప్పటి నుండి ఇప్పటి వరకు కూడ అందులో వ్యవసాయం చేసుకుంటూ పంటలు పండిస్తున్నమన్నారు. ముఖ్య విషయమెంటంటే 1975 రెవిన్యూ ఖాస్రప్రకారం 70 సర్వేనెంబర్ మొత్తం 40 ఎకరాల 20 గుంటల భూమి రికార్డులలో ఉండగా ఇదే సర్వేనెంబర్ భూమి 1985లో 48 ఎకరాలుగా రికార్డులలో నమోదైనదని,ఇదే అదునుగా భావించి కొంత మంది అక్రమంగా రికార్డులలోకి చేరిపోయారని తెలిపారు. అప్పుడు అక్రమంగా రికార్డులలోకి వచ్చి చేరినవారే ఇప్పుడు అక్రమంగా మాభూమిలోకి వచ్చి ఇది మాదని అంటున్నారని, హద్దులు చేసుకుని భూమికి మేము కడిలు పాతుకుంటే పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన వ్యక్తులు కడిలు విరగగొట్టి, భూమి ఒరాలు ధ్వంసం చేశారన్నారు. అక్రమంగా కడిలు విరగగొట్టి మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్న వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేస్తేనే వారిపై ఎస్ఐ మహిపాల్ రెడ్డి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మాకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా ఎస్పీ, తూప్రాన్ డీఎస్పీ, సీఐ, మండల తహసీల్దార్ కు పిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## క్రీడా సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** రాష్ట్రస్థాయిలో మెడల్స్ గెలుపొందిన ఏటూర్ నాగారం క్రీడాకారుల కు సీఐ రాజు క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్స్ జావలి ఇస్తానని క్రీడాకారులకు మాట ఇవ్వడం జరిగినది. మాట ఇచ్చిన ప్రకారం మరిచిపోకుండా సోమవారం బదిలీపై వెళ్తూ కూడా గుర్తుంచుకొని స్పోర్ట్స్ మెటీరియర్స్ తెప్పించి, నూతన సీఐ శ్రీనివాస్, సీఐ రాజు, సీఐ ఆఫీసులో కోచ్ పర్వతాల కుమార్ స్వామికి వారిద్దరూ కలిసి స్పోర్ట్స్ మెటీరియర్స్ ఇవ్వడం జరిగినది.

## జీవో నం.1ను ఉల్లంఘిస్తూ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట:** జీవో నెంబర్ 1ను ఉల్లంగిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్, స్టేషనరీను పాఠశాలలో విక్రయిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులను పిడిఎస్‌యూ డివిజన్ కార్యదర్శి కొమ్ముక రవి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవోనెంబర్ 1లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందని, ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం, టై, బెల్టు, వంటి అంశాలను నిశితంగా పొందుపర్చారన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో కూడా ఆయన పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలుచేయరాదని స్పష్టంగాఆ ఆదేశాలున్నాయన్నారు. కాని ఆ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ స్కూల్ గదిలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు.ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలను యాజమాన్యాలు వసూలుచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాజు, రమేష్, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదు

**ప్రజాపక్షం/ హన్మకొండ టౌన్ :** ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్‌కేవీ కేయూ అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో కాకతీయ కళా తోరణాన్ని తెలంగాణ రాజ ముద్ర నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ జూన్ 1న చేసిన కార్యక్రమానికి పోలీసులు అక్రమంగా కేసు నమోదుచేసి అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కేవీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్య యుతంగా చేసిన నిరసనకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కాకతీయ కళా తోరణంపైన మాట్లాడే స్వేచ్ఛ ఇక్కడి ప్రజలకు లేదా.. కాకతీయ కళా తోరణం జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్స్ విడుదల చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం



ఇచ్చిన ఉద్యోగాలకు ప్రశంసా పత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటున్నారని, ఇంటర్వ్యూల్లో సైతం సీఎం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ వచ్చే వరకు బీఆర్ఎస్‌వీ విభాగం పోరాటం చేస్తుందన్నారు. విద్యార్థి నాయకులు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్య కిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి వీరస్వామిలను అరెస్ట్ చేయగా వారు సొంత పూచీకత్తుపై విడుదలయ్యారు. విద్యార్థి నాయకులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు కిరణ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ అల్లర్లు దురదృష్టకరం

### టిపిసిసి నాయకులు సుప్రబాత్‌రావు

**ప్రజాపక్షం/రామాయంపేట :** మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన అల్లర్లు దురదృష్టకరమని టీపీసీసీ నాయకులు చౌదరి సుప్రబాత్‌రావు అన్నారు. ఇలాంటి సంఘటనలను కాంగ్రేస్ పార్టీ ఖండిస్తుందన్నారు. సోమవారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రేస్ పార్టీ ఎప్పుడు హింసను, దౌర్జన్యాలను సహించందన్నారు. ఎవరు తప్పు చేసిన పోలీసులు సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లా ప్రజలు శాంతియుతంగా గతంలో మాదిరిగా కలిసి ఉండాలన్నారు. బీజేపీ నాయకులు పంజా విజయ్‌కుమార్ మైనంపల్లి హన్మంతరావు, మైనంపల్లి రోహిత్‌రావులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తప్పు పట్టారు. నిత్యం సేవాకార్యక్రమాలు చేయడం తప్ప వేరే వ్యాపకం లేని మైనంపల్లి కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ దేమె యాదగిరి, దోమకొండ యాదగిరి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, అల్లాడి వెంకటి, ఎర్రగొల్ల రమేష్, దామరచెరువు మాజీ సర్పంచు శివకుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు శివ, చింతల స్వామి, బైరం శంకర్, చాకలి వెంకటి, కుమార్ సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/పాలకుర్తి:** విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఫోర్‌మెన్ వీర్యా నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లైన్‌మెన్ రమేష్‌తో కలిసి బిల్లు కలెక్షన్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రసీదులు రాసిస్తూ మాన్యువల్ బిల్లులు వసూలు చేసే పద్ధతిని స్వస్తి పలికామని, ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సమస్యలు ఫోన్ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ చేవచ్చన్నారు. అయితే ప్రస్తుతం నూతనంగా విద్యుత్ లైన్లు, లైన్ ఇన్స్‌పెక్టర్లు ప్రత్యేకంగా ఐడీలు అందించి ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మాన్యువల్ వచ్చే రసీదులతో తప్పులు జరిగే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం మొబైల్ పేమెంట్ విధానంతో ఎలాంటి తప్పులకు అవకాశం ఉండదని, వినియోగదారుల నుండి ఎప్పుడైనా, ఎక్కడైనా ఆన్‌లైన్ పేమెంట్‌తో బిల్లులు వసూలు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీ లక్ష్మ ణ్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షకులకు అరెస్టు నిరసిస్తూ పాపన్నపేట బంద్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మెదక్ పట్టణంలో గోరక్షకులతో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అక్రమ అరెస్టు నిరసిస్తూ బిజెపి, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాపన్నపేటలో సోమవారం బంధు నిర్వహించారు. ఈ బందుకు మద్దతుగా వ్యాపారస్తులు బ్యాంకులు, వ్యాపార వాణిజ్య సంస్థలు హోటల్లు, ఉదయం నుండే స్వచ్ఛందంగా బందు పాటించి వీరికి మద్దతుగా నిలిచారు. మెదక్ లో జరిగిన సంఘటనలో 23 మందిపై కేసు నిర్వహించి అరెస్ట్ చేసి రిమాండ్ పంపినందుకు బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందన్నారు. మండల అధ్యక్షుడు బి కొండ రాములు, మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్, నాయకులు నరేష్ దుర్గాప్రసాద్, వెంకట్, జగదీష్, గురు చరణ్, కృష్ణ, సంతోష్ రెడ్డి, ఆకాష్ నాయక్, కిష్టయ్య, శంకర్, భాగేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపదాస్ మున్షితో గాడిపల్లి భేటీ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప దాస్ మున్సితో సోమవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో త్వరలో భర్తీ చేయబోయే నామినేట్ పోస్టుల్లో పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన నాయకులు,కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశానని,దానికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి వెంకట్ రెడ్డి,కృష్ణ,సంతోష్,మహేష్ తదితరులు పాల్గోన్నారు.

## వెంకటాపూర్ ఎస్ఐగా జక్కుల సతీష్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ నూతన ఎస్ఐగా జక్కుల సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన చల్లా రాజు బదిలీపై ములుగు జిల్లా కేంద్రంకు వెళ్ళారు. కాగా కొడిశాల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జంగిలి సతీష్‌ను వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్‌కు కేటాయించగా, ఆయన పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో గుడుంబా, గుట్కా అమ్మకాలు నిషేదించాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక మెదక్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలో శనివారం రాత్రి కొందరు అల్లరుముఖలు సృష్టించిన విధ్వంసం బాధాకరమని, మతసామరస్యానికి ప్రతీక మెదక్ పట్టణంలో ఇలాంటి ఘటనలు జరడం దురదృష్టకరమని, ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఉండాలని, ముఖ్యంగా యువత స్వార్థ రాజకీయాలకు దూరంగా ఉండాలని మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,న్యాయవాది జీవన్ రావ్ లు అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్ సమియోద్దీన్, నాయకులు మందుగుల గంగాధర్,బొజ్జ పవన్, హ



న్మంతు, సంసన్ సందీప్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పార్టీ నాయకులు, న్యాయవాది జీవన్ రావులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో కొందరి స్వార్థ రాజకీయాల కోసం అల్లరుముఖలు గొడవలు సృష్టించారని మండిపడ్డారు. ఈ గొడవల్లో గాయపడ్డ ఇరువర్గాలకు సంబంధించిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు తో పాటు నియోజక వర్గ ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్ లు ఎప్పటికప్పుడు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు, స్థానిక నాయకులతో సమాచారం తీసుకుంటూ పోలీసులకు సూచనలు జారీ చేశారని అన్నారు. అత్యంత తక్కువ సమయంలోని గొడవలు లేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. అల్లరుమూఖలు సృష్టించిన గొడవల్లో పోలీసులు నిష్పక్షపాతంగా వహిస్తున్నారని అన్నారు. ఎవరినైనా, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, పోలీసులు ఏ పార్టీకి పనిచేయదని వారు స్పష్టం చేశారు. మెదక్ అంటేనే మతసామరస్యాలకు ప్రతీకగా నిలిచిన మెదక్ పట్టణంలో ఇలాంటి గొడవలు జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరు వర్గాల యువకులు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మీ తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకోని నడుచుకోవాలని సూచించారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండగ బక్రీద్ అని మంత్రి సీతక్క అన్నారు. ముస్లింలకు బక్రీద్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవక్తల అంచలంచెలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండగ అద్దం పడుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని మంత్రి సీతక్క అన్నారు.



**ప్రజాపక్షం/పాలకుర్తి:** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ మండల నాయకులు మహ్మద్ యాకూబ్ తేనేటి విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సద్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ అని అన్నారు. ప్రవక్తల అచంచలమైన భక్తి త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ విజయేందర్ రెడ్డి, నాయకులు సురేష్ నాయక్, బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, కమ్మగాని నాగయ్య, కమ్మగాని రమేష్, పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, శోభన్‌బాబు, సలేంద్ర సందీప్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బక్రీద్ సందర్భంగా సోమవారం పలువురు ముస్లీంల ఇండ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ముస్లీం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిలాల అధ్యక్షులు జాఫర్, షరీఫ్, జమాల్ షరీఫ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం ఉత్సాహంగా జరుపుకున్నారు.ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుంది జీవితంలో ఎదురయ్యో సమస్యలను ధైర్యంతో ఎదుర్కొని దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుంది. కాగా బక్రీద్ సందర్భంగా మండలంలోని ముస్లింలు మండల కేంద్రంలోని ఈద్గాల వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా నాయకులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాపు,నాయకులు వామన్ రావు,గుడాల శ్రీనివాస్, జామ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు గయాస్ ఖాన్,ముస్లిం మత పెద్దలు మతీన్ ఖాన్, సలావుద్దీన్, మహిమూద్ ఖాన్, ఎండి ఇర్షాద్,ముజీబ్ ఖాన్, మాజిద్, చాంద్ ఖాన్,మసూద్ ఖాన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలము లో బక్రీద్ వేడుకలు జరుపుకున్న ముస్లిం సోదరులు ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో మరియు మత పెద్దలు పాల్గొని బక్రీదు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



**ప్రజాపక్షం/గణపురం :** త్యాగానికి ప్రతిక బక్రీద్ పండగ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం గణపురం మండలంలోని చెల్పూర్ ఈద్గా లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకలల్లో ముఖ్య అతిథిగా గండ్ర సత్త న్న పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతీ ఒక్కరూ నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందన్నారు. ఈ ఈద్గాలో బోర్ వేయించి అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ముస్లిం ప్రెసిడెంట్ హీమామ్, మజీద్ ప్రెసిడెంట్, షఫీ మోల్ సాబ్, అంజత్, అక్బర్, జహీర్, అయూబ్, జాహోర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** బక్రీద్ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులతో పండుగ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏటూరునాగారం మండల ముస్లిం ప్రజలకు ఈద్‌ఉల్అదా ముబారక్. బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ఏటూరునాగారం మండల ముస్లిం సోదరులకు, ముస్లీం కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలోని ముస్లీంలు సోమవారం భక్తి



శ్రద్దలతో బక్రీద్ వేడులకు భక్తి శ్రద్దలతో సాంప్రదాయ పద్ధతులతో ఘనంగా నిర్వహించుకోగా వేలేరు మండకేంద్రం లోని జామా మసీద్ హజ్రత్ షేక్ ఫరీద్ (షకర్ గంజ్ బాబా )దర్గా వద్ద దర్గా కమిటీ సభ్యులు ముస్లీం కులసంఘస్తులు మతపెద్దలు సాంప్రదాయంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అనంతరం చిన్నా పెద్దాఅనే బేధాభిప్రాయాలు లేకుండా ఆలింగనం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో ముస్లీం కులస్తులు,సంఘ సభ్యులు,మతపెద్దలు జామామజీద్ నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** త్యాగానికి ప్రతి రూపమే బక్రీద్ పండగ అని మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలో బక్రీద్ పండగ సందర్భంగా మజీద్ వద్ద ముస్లింల సోదరులను కలిసి బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి సాహసానికి ప్రతి రూపమే బక్రీద్ పండగని కౌడిపల్లి లో ముస్లింలు శాంతి యుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవడం సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ అహ్మద్, విఎస్ఎల్ఆర్ యువసేన అధ్యక్షులు మహబూబ్ యాదుల్, ముస్లిం పెద్దలు రసూల్, సలావుద్దీన్, మిన్హాజ్, షేక్ హుస్సేన్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** బక్రీదు పండగ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు సోమవారం



ప్రార్థనలు చేశారు. శాంతి సౌభ్రతృత్వానికి దానధర్మాలకు బక్రీదు పండగను జరుపుకుంటారని ముస్లిం సోదరులు తెలిపారు. అందర్నీ చల్లగా చూడాలని అల్లాను కోరుకున్నామని ముస్లిం సోదరులు తెలిపారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ హలైబాలై తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనాబ్, తలహా, అబ్దుల్, అజ్గర్, మైనుద్దీన్, ఇక్బాల్, నసీరుద్దీన్, ఇబ్రహీం, బాబు మియా రబ్బు, పాషా, నూర్ భాషా అధ్యక్షులు అబ్దుల్, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జహిరాబాద్ నియోజకవర్గంలో బక్రీద్ పండగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. నూతన వస్త్రాలు ధరించారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జహీరాబాద్ ఎంపి సురేష్ శేట్కర్ రాష్ట్ర ఫీల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర రెడ్డి, మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ తదతరులు ప్రార్థన స్థలికి చేరుకుని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఇండస్ట్రీస్ చైర్మన్ తన్వీర్ ను కలిసి అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పారు. త్యాగానికి ప్రతిక బక్రీద్ పండగ అని పలువురు పేర్కొన్నారు. అన్ని మతాల వారు కలిసి ఇక్కడ పండగలు జరుపుకోవడం జహీరాబాద్ అనవాయితీ అన్నారు.



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** త్యాగానికి చిహ్నమైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరీ సోదరీమణులందరికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని తన నివాసములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లీంలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండులలో ఈ బక్రీద్ పండుగ ఒకటని అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రత్యీ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**ప్రజాపక్షం/దుబ్బాక:** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ వేడుకలను దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మిరుదొడ్డి, రాయపోల్, తొగుట, అక్బర్‌పేటభూంపల్లి, దౌల్తాబాద్, దుబ్బాక మండలాల్లో ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయమే ఈద్గాల వద్దకు వెళ్లి తమ పెద్దలకు పుష్పాలను సమర్పించి ప్రార్ధన చేశారు. కు ర్బానీ ద్వారా వస్తువులు, దుస్తులు, ఆహార ధాన్యాలు దా నం చేశారు. మసీదుల్లో బక్రీద్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** సోమవారం నాడు బక్రీద్ సందర్భంగా ముస్లీం సోదరులు ఆశ ఫంక్షణ్ హాల్ వద్ద ఉన్న మసీదు ,డిగ్రీ కళాశాల వద్ద నున్న దర్గాలో బస్టాండ్ దగ్గర ఉన్న మసీ



దులో కలిసి కట్టుగా వందలాది సంఖ్యలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు మాట్లాడుతూ బక్రీద్ పండుగ జానీ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగ సూర్తి ని స్మరించుకుంటూ ముస్లీం సోదరులకు ఈ పండుగను జరుపుకుంటామన్నారు. అలాగే సకాలంలో వర్షాల కురిసి పాడి పంటలతో సస్యశ్యామంలంగా ఉండాలని ప్రజాలందరు ఐక్యమత్యంతో సోదర భావంతో మెల



గాలని ప్రార్థించుకోవడం జరిగిందన్నారు.

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ముస్లింలు ప్రార్థనలో పాల్గోన్నారు.జిల్లా వ్యాప్తంగా ముస్లింలు మసీదులు,ఈద్గాల వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుకున్నారు. ప్రవక్త త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని,ధనిక,పేద తారతమ్యాలకు అతీతంగా ముస్లింలు అందరూ ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా పండుగ జరుపుకున్నారు. బక్రీద్ పండుగ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

**ప్రజాపక్షం/ నర్సంపేట:** తాగ్యానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సాంబయ్య



గౌడ్ అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకోని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి సత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటారని మహమ్మద్ ప్రవక్త బోధనలు సమైక్యతా బావంతో ఎంతో వైభవంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. ఈపండుగ సందర్భంగా పెద్దలను స్మరించుకోని వారికి శ్రద్ధాంజలి ఘటిస్తారనిఅన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దండెం రతన్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం, నాంపల్లి వెంకటేశ్వర్లు, ఉత్తమ కుమార్, వాజీద్, అఖిల్, ఆఫీస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదర సోదరీమణులు సోమవారం బక్రీద్ పండగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా వచ్చే ఈ పండగను ముస్లిం సోదరులు మసీదులో వెళ్ళి వారి ఆరాధ్య దైవాన్ని పూజించుకుంటు నమాజ్ చేసుకొని ముస్లిం సోదరులు అందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. తదనంతరం వారి కుటుంబాలలో వారి వారి కుటుంబ సభ్యులతో పండగను జరుపుకున్నారు.



# అడ్డూ అదుపు లేకుండా చెరువు మట్టి తవ్వకాలు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మట్టిమాఫియా జోరుగా సాగుతుంది. అడ్డు అదుపు లేకుండా మండలంలో చెరువు మట్టిని తరలిస్తు మట్టి మాఫియా సాగిస్తున్నారు.వర్ధన్నపేట పట్టణ శివారు అక్కమకుట్లో, మండలంలోని ఉప్పరపల్లి గ్రామ ఎల్లమ్మ చెరువులో కొంతమంది మట్టి త్రవ్వకాలకు పాల్పడుతూ మట్టిని వ్యాపారంగా మలుచుకున్నారు. కొంతమంది అక్రమంగా చెరువులో మట్టి త్రవ్వకాలు జరిపి యదేచ్ఛగా ఇటుక బట్టీలకు అమ్ముకుంటూ లక్షల రూపాయల విలువ చేసే మట్టిని వ్యాపారంగా మార్చి దందా కొనసాగిస్తున్నారు.చెరువులో హిటాచిల సహాయంతో సుమారు 40కి పైగా టిప్పర్ల ద్వారా పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారీతిన మట్టి త్రవ్వకాలు జరుపుతున్నారు. చెరువు మట్టి తరలింపును గ్రామస్థులు అడ్డుకోగా మైనింగ్, ఇరిగేషన్, రెవిన్యూ అనుమతులు ఉన్నాయంటూ మట్టి మాఫియా సాగిస్తున్నారు. ఇ దంధా లో అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతో మట్టి తరలింపు జరుగుతుందని తెలుపుతున్నారు. మట్టి తరలింపు చేయడం కోసం ఎవరి వాటా వారిదే



నాట గ్రామస్తులకు దాదాపు ఆరు లక్షలు, లీడర్ లకు, అధికారులకు, మరో రేటు, సమాజంలో గుర్తించ బడిన కొందరికి, అక్రమ దండాలే దానర్జన ధ్యేయంగా తిరుగుతున్న మరి కొందరికి వేరే రేటు ఫిక్స్ చేసుకొని ఎవరి వాటా వారికీ ముట్టజెప్పి నటారువాతే దందా కొనసాగిస్తున్నారని బహిరంగంగా చెపుతున్నారు. నిజానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే పేరు చెప్పుకొని మట్టి మాఫియా, ఇసుక దందా చేస్తుంటే ఇక ఆపేదేవారు దానికి అడ్డు వచ్చేది ఎవరు..? సందీప్ధంలో ప్రజలు... 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రూలింగ్ పార్టీలో ఉన్న ఆరూరి రమేష్ కోట్ల రూపాయల ఖర్చులు పెట్టి ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ తెచ్చుకొని కొద్ది సమయంలోనే ప్రజలకు చేరువైన కె ఆర్ నాగరాజు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం అడపాదడపా చేసిన ఒక్క రూపాయి కూడా పంచకుండా ఉన్నా కూడా వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలు రాష్ట్రం ఉలిక్కిపడేలా అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ను గెలిపించిన సంగతి విధితమే ప్రజల మన్ననలను పొంది సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాయి ఎమ్మెల్యే ను కొంతమంది అక్రమార్కులు ఈ అక్రమ దందాలో వారి పేరు చెప్పుకొని దంధాలు చేస్తున్నారా...? లేదా ఎమ్మెల్యే ఈ దందాలో హస్తముందా...? ఎవరికి ఏమీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రజాసేవలో ముందుకు వచ్చిన నిజాయితీ కూడా ఎమ్మెల్యే పై అక్రమార్కుల వల్ల చెడు పేరు వస్తుందా..? మంచి పేరు వస్తుందా...? దీనిపై సమీక్షించి ఈ అక్రమ గ్రంథాలు చేస్తున్న వారిపై దృష్టి సారించి ప్రజాసేవలో ముందుకు పోవాలని నియోజక వర్గ ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన కలెక్టర్లు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్, హన్మకొండ జిల్లాలకు నూతన కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లు సత్య శారదాదేవి, ప్రావీణ్య సోమవారం హన్మకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చ జరిగింది.

## లీడ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



**ప్రజాపక్షం/ నర్సంపేట:** లీడ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని గ్రంథాలయ ఉద్యమ కర్త, సాహితీవేత్త కాసుల రవి కుమార్ అన్నారు.లీడ్ లైబరి ఆధ్వర్యంలో ఇటీవల నర్సంపేట నుండి మరో గ్రంథాలయ ఉద్యమ యాత్రను ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కాసుల రవి కుమార్‌ను పలువురు మేధావులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఒక గ్రంథాలయం, ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం, ప్రతి పాఠశాలలో ఒక గ్రంథాలయం ఉండేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు రఘుపతి, నర్సింహా, శ్రీనివాస్, పిట్టల సురేందర్, శివ, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన కొత్త సురేందర్



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీలోని ఆయన నివాసంలో బిజెపి ఎస్‌టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానిం చేశారు. ఈ సందర్భంగా కొత్త సురేందర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధానమంత్రిగా బాధ్యత నిర్వహణలో బండి సంజయ్ సహాయ మంత్రిగా ఉండడం చాలా సంతోషకరమని అన్నారు.

## గ్యాస్ సబ్సిడీ అందక లబ్ధిదారుల ఆందోళన

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు అనే హామీలతో గ్యాస్ సిలిండర్‌కి సబ్సిడీ ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు వరకు గ్యాస్ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం 374...470 చొప్పున కొందరికి మాత్రం, 2024 మార్చి నెల వరకు చెల్లించింది. ఆ తర్వాత ఏ ఒక్క లబ్దిదారుడికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌పై చెల్లించలేదు. కేంద్ర ప్రభుత్వం మాత్రం రూ.47 రూపాయల 38పైసలు ఎన్నికల కోడ్ అనంతరం సైతం నేటి వరకు చెల్లిస్తూ ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల కోడ్ విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న సబ్సిడీ ఆగిపోయింది. ఎన్నికల కోడ్ ఎన్నికల సంఘం ఎత్తివేసింది. అయినా నాటి నుండి నేటి వరకు నిత్యం గ్యాస్ వినియోగదారులు గ్యాస్ డీలర్‌ను, మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బందిని, సబ్సిడీ డబ్బులు ఎప్పుడు వస్తాయంటు నిత్యం వేధించడంతో మండల పరిషత్ సిబ్బంది, గ్యాస్ డీలర్ సిబ్బంది, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాపాలనలోని దరఖాస్తు గ్యాస్ డీలర్ల వద్ద అప్‌లోడ్ చేయించుకున్న కానీ నేటికి సబ్సిడీ రాకపోవడం ఇది ఆరంభ శురత్వమేనా ఆచరణలో ఉంటుందా లేదా అనేది ప్రభుత్వం, అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉంది.

## అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. వరంగల్ పట్టణంలోని అండర్‌బ్రిడ్జి వద్ద ఓంకార్ భవన్ ఏఐఎఫ్‌డిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా అనేక పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. పాఠశాలలోనే పాఠశాల యాజమాన్యాలు పక్కనే రూమ్ కిరాయికి తీసుకోని పాఠ్యపుస్తకాలు అమ్ముతూ లాభం ధ్యేయంగానే పనిచేస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టానికి లోబడి ఫీజుల నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.



యూకేజీ పిల్లల వద్ద వేల రూపాయలు వసూలుచేస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారన్నారు. తక్షణమే వాటిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సాయి, గ్రేటర్ వరంగల్ నాయకులు పోలబోయిన రాజు, జవాజి, శ్రీజిత్, సంకినేని సాయి, సిరబోయిన దినేష్, కొమ్ముల సన్ని తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ ఎప్పుడు ప్రారంభిస్తారు



**ప్రజాపక్షం/కొహెడః** కొత్త పెన్షన్ ఎప్పుడు ప్రారంభిస్తారని బిజెపి మండల అధ్యక్షుడు కొహెడ ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వేంకటేశం అన్నారు.సోమవారం విలేకరుల సమావేశంలో కొహెడ ఎంపీటీసీ స్వరూప వేంకటేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంబించిన దాటవేత విధానాలే ఈ ప్రభుత్వం ప్రయనిస్తుందా లేక అర్హులైన వారందరికి పెన్షన్ త్వరగా మంజూరు చేస్తుందా లేదా తెల్చిచెప్పాలన్నారు.కొత్త ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా నేటికి పెన్షన్ పెంపు పెంచకుండా, కొత్త పెన్షన్ మంజూరు విషయంలో నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం ఎందుకో తెలియజేయాలన్నారు.కొహెడ మండల వ్యాప్తంగా అర్హులైన వారు పెన్షన్ దరఖాస్తులు చేసుకొని సంవత్సరాల తరబడి అనేక మంది ఎదురుచూస్తున్నప్పటికి గత ప్రభుత్వంలో నోచుకోకుండా నేటి కొత్త ప్రభుత్వంలోనైన పెన్షన్ అందుతుందని భావిస్తున్న దరఖాస్తు దారులకు ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలో అయోమయ పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా కొత్త పెన్షన్, పెన్షన్ పెంపు త్వరగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.లేనిపక్షంలో ప్రజాఉద్యమలకు స్వీకారం చూడతామన్నారు.

## వాజేడు ఎస్ఐగా రుద్రారపు హరీష్



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ములుగు వీఆర్‌లో ఉన్న రుద్రారపు హరీష్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఐ చేవెళ్ల వెంకటేశ్వరరావు నుండి సోమవారం పదవీ బాధ్యతలు తీసుకొని బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ నుండి బదిలీపై వెళ్తున్న ఎస్ఐ ములుగుకు బదిలీ అయ్యారు. అనంతరం ఎస్ఐ హరీష్ మాట్లాడుతూ వాజేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏజెన్సీలో ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అమలు చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. బదిలీపై వెళ్తునన చేవెళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాజేడు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించడానికి సహకరించిన సిబ్బంది, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బక్రీద్ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ములుగు జిల్లా, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వాడగూడెం(జి)లో 10 ఎకరాల భూమికి హక్కుదారులు ఆదివాసీలేనని, ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో 1/70, ఎల్‌టిఆర్ చట్టాలను ప్రభుత్వాలే నిర్వీర్యం చేస్తున్నట్లుగా వ్యవహార శైలి గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 8వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల కొమరం భీమ్ కాలనీ, ఆదివాసీలు గత 30 సంవత్సరాల క్రితం వాడగూడెం(జి) సర్వే నెంబర్ 27 భూమిలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలపై 5 సంవత్సరాలుగా గిరిజనేతరులు దేవస్థానం భూమి పేరిట అన్యంపుణ్యాం ఎరగని ఆదివాసీలపై పలు కారణాలు చూపిస్తూ భూమి నుండి ఎల్లగొట్ట ప్రయత్నం చేస్తున్నారని, కొమరం భీం కాలనీ ఆదివాసీ ప్రజలకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు, భూమిపైన



హక్కు లేదని, 1/70 ఎల్‌టిఆర్ చట్టాలు స్పష్టం చేస్తున్నాయని, ప్రభుత్వ భూమిని దేవస్థానాల పేరిట, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న, భూ బదలాయింపు జరగాలన్న, పీసా గ్రామసభ తీర్మాణం ఆమోదం పొందిన తర్వాతనే భూమిపై ప్రభుత్వానికైనా హక్కు ఉంటుందని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి అన్నారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలకు కలెక్టర్ న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి మడకం చిట్టిబాబు, జిల్లా కోశాధికారి కుచ్చింటి చిరంజీవి, కొమరం భీమ్‌కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆరూరి



**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండలంలోని మూడెత్తుల తండాకు చెందిన జాటోతు రవి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబాన్ని, పర్వతగిరి గ్రామానికి చెందిన మట్ట కుమారస్వామి, దేవిలాల్‌తండాకు చెందిన గుగులోతు మాంగ్య, పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ తండ్రి అమృతునాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను బీజేపీ నాయకుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ పరామర్శించారు. ఆరూరి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.